ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచం - ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారాల కోసం చూస్తోందని, వాటిని అందించే ప్రతిభ, సామర్థ్యం భారత యువతకు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

2. బ్రిక్స్ సాంప్రదాయ, దేశీయ క్రీడల ప్రదర్శన 2026ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ రేపు ప్రారంభిస్తారు.

3. తూర్పు ఆఫ్రికాలోని జిబౌటి తీరంలో పడవ మునిగిపోయిన ఘటనలో 109 మంది వలసదారులు ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ వలస సంస్థ వెల్లడించింది.

4. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------------

**PM-CHENNAI SCHOOL ADDRESS**

ప్రపంచం -ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారాల కోసం చూస్తోందని, వాటిని అందించే ప్రతిభ, సామర్థ్యం భారత యువతకు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సాయంత్రం చెన్నైలో జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లో మోదీ ప్రసంగించారు. వికసిత భారత్ ను సాకారం చేయడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. దేశ యువతకు అపారమైన అవకాశాలను అందిస్తోందని, వారు తమ సామర్థ్యాన్ని గ్రహించి దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు. యువత అభివృద్ధి చేసే వినూత్న

ఆలోచనలు, పరిష్కారాలు దేశ భవిష్యత్తునే కాకుండా ప్రపంచ భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.

**Byte - PM MODI**

దేశ తయారీ రంగ వృద్ధిని ప్రస్తావిస్తూ, ఈ రంగం విస్తరణ యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పించిందని మోదీ అన్నారు. దేశ రక్షణ రంగ ఎగుమతులు 50 రెట్లు పెరిగాయని, ఇంజనీరింగ్ ఎగుమతులు కూడా కొత్త రికార్డు స్థాయికి చేరుకున్నాయని మోదీ చెప్పారు. భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ల తయారీదారుగా అవతరించిందని ప్రధానమంత్రి అన్నారు. 2014 నుంచి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని ఆయన తెలిపారు.

**Byte - PM MODI**

ప్రభుత్వాలు మారినప్పటికీ, తమిళనాడు అభివృద్ధికి, దాని ప్రజల సంక్షేమానికి తన నిబద్ధత మారలేదని, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సహకారంతో ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తానని మోదీ తెలిపారు.

**NSD**

---------------------------

**EVE PM-CHENNAI VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చెన్నైలోని ఐఐటి-మద్రాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు వ్యాప్తంగా 13 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులలో రోడ్డు, రైలు రవాణా, పోర్ట్ మౌలిక సదుపాయాలు, పెట్రోలియం, శాస్త్రీయ పరిశోధన వంటి రంగాలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కూడా హాజరయ్యారు. ఈ ప్రాజెక్టులలో సుమారు 3,700 కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారి పనులు, చెన్నై పోర్ట్, కామరాజర్ పోర్ట్, వి. ఓ. చిదంబరనార్ పోర్ట్ లలో చేపట్టిన కార్యక్రమాలు, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధి వంటివి ఉన్నాయి.

**NSD**

---------------------------

**MANDAVIYA - BRICS SPORTS**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రేపు ప్రారంభం కానున్న 'బ్రిక్స్ సాంప్రదాయ, దేశీయ క్రీడల ప్రదర్శన 2026'ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభించనున్నారు. భారత దేశ బ్రిక్స్ అధ్యక్షతన, గుజరాత్ ప్రభుత్వ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ క్రీడలను నిర్వహిస్తోంది. తమ సాంప్రదాయ, దేశీయ క్రీడా పద్ధతులను ప్రదర్శించడానికి బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధుల బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నాయి. క్రీడల ద్వారా దేశాల మధ్య వారసత్వ సంరక్షణ, ప్రజల మధ్య సహకారాన్ని పెంపొందించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**EAST AFRICA-BOAT CAPSIZE**

తూర్పు ఆఫ్రికాలోని జిబౌటి తీరంలో 305 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ మునిగిపోవడంతో 15 మంది పిల్లలతో సహా 109 మంది వలసదారులు ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ వలస సంస్థ వెల్లడించింది. జిబౌటి నుంచి యెమెన్‌కు వెళ్తున్న ఈ పడవ గురువారం రాత్రి ప్రమాదానికి గురైంది. 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడగా, కనీసం మరో 116 మంది ఆచూకీ గల్లంతయ్యారు. హార్న్ ఆఫ్ ఆఫ్రికా ప్రాంతానికి చెందిన వేలాది మంది వలసదారులు మెరుగైన ఆర్థిక అవకాశాలు, భద్రత కోసం జిబౌటి మీదుగా ప్రయాణించి బాబ్ ఎల్-మండెబ్ జలసంధిని దాటి గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారని అధికారులు తెలిపారు.

**NSD**

-----------------------------

**ATTACK**

సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై హౌతీలు జరిపిన దాడిని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరెస్, పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడిలో 12 మంది మరణించగా, మరో 309 మంది గాయపడ్డారు. ఈ దాడి

నిన్న జరిగిందని, దీనివల్ల పలువురు తీవ్రంగా గాయపడ్డారని సౌదీ అరేబియా జనరల్ అథారిటీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ -GACA తెలిపింది. మృతులలో నలుగురు సౌదీ పౌరులతో పాటు బంగ్లాదేశ్, అమెరికా, ఈజిప్ట్, జోర్డాన్, సిరియా, పాలస్తీనా, సూడాన్ దేశాలకు చెందిన వారు ఉన్నారు. ఈ దాడిని ఖండిస్తూ, గుటెర్రెస్... పౌరులు, ప్రజా మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని, వాటిని తక్షణమే నిలిపివేయాలని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు.

**NSD**

**----------------------------**

**RIYAD SAUDI ATTACK**

గత కొన్ని రోజులుగా రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై వరుసగా జరుగుతున్న దాడులను, ముఖ్యంగా నిన్న జరిగిన దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ సంతాపం తెలిపింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ప్రజలు, మౌలిక సదుపాయాలే లక్ష్యంగా పదేపదే జరుగుతున్న దాడులు ఆమోదయోగ్యం కాదని, అటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని న్యూఢిల్లీ పేర్కొంది. సౌదీ అరేబియా సార్వభౌమాధికార పరిరక్షణలో ఆ దేశ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ సంఘీభావంగా నిలుస్తుందని, ఆ ప్రాంతంలో వీలైనంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆశిస్తున్నట్లు కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**
**NSD**

**----------------------------**

**DEFENCE-INS TRISHUL**

రాయల్ నేవీతో కలిసి భారత్-యూకే ద్వైపాక్షిక సముద్ర విన్యాసం కొంకణ్-26లో పాల్గొనేందుకు భారత నావికాదళ నౌక ఐఎన్ఎస్ త్రిశూల్ యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్లైమౌత్‌కు చేరుకుంది. ఈ విన్యాసాలు గురువారం వరకు ప్లైమౌత్ తీరంలో రెండు దశల్లో జరుగుతాయని, ఇరు దేశాల నౌకాదళాల మధ్య పరస్పర సహకారాన్ని, అవగాహనను

పెంచుతాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్-యూకే విజన్ 2035లో పేర్కొన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని, ఉత్తమ పద్ధతుల మార్పిడి, మెరుగైన కార్యాచరణ సహకారం ద్వారా, సంక్లిష్టమైన సముద్ర పరిస్థితులలో సజావుగా పనిచేయడానికి ఇరు దేశాల నౌకాదళాల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, తద్వారా సముద్ర శాంతి, భద్రత పట్ల వారి శాశ్వత భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడమే కొంకణ్-26 లక్ష్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------------

**BJP CONGRESS PRESSER**

లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణల కారణంగా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి పార్లమెంట్ సభ్యుడు బిమోల్ అకోయిజామ్‌ను తొలగించిన ఆయనపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ విమర్శించింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ ఎంపీ బాన్సురి స్వరాజ్ మాట్లాడుతూ... ఈ విషయంపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వం మౌనం వహించడంపై ప్రశ్నలు లేవనెత్తారు. పార్టీ ఎంపీపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆమె కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు.

**NSD**

----------------------------

**OIL TANKER RESCUE**

రాస్ అల్ ఖైమా తీరంలో MT GEM నెం. 2 అనే చమురు ట్యాంకర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 22 మంది భారతీయ సిబ్బందిని రక్షించినట్లు దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్ ధృవీకరించింది. యూఏఈ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని, భారతీయ నావికులకు సాధ్యమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నామని కాన్సులేట్ తెలిపింది. నిన్న ఒక చమురు ట్యాంకర్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందుకున్న తర్వాత, యూఏఈ నేషనల్ గార్డ్ కమాండ్‌కు చెందిన కోస్ట్ గార్డ్ విభాగం 22 మంది ఆసియా జాతీయులను రక్షించింది.

**NSD**

----------------------------

**RAILWAY - RECRUITMENT**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్, గ్రాడ్యుయేట్ రిక్రూట్‌మెంట్ 2026 కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేశాయి. ఇండియన్ రైల్వేస్ వ్యాప్తంగా మూడు వేల 548 గ్రాడ్యుయేట్-స్థాయి పోస్టుల కోసం ఈ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ రిక్రూట్‌మెంట్‌లో చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ సహా నాలుగు కేటగిరీల పోస్టులు ఉన్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 8న ప్రారంభమైంది, అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చు.

**NSD**

**----------------------------**

**IMD - DAY WEATHER**

ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, పశ్చిమ రాజస్థాన్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మంగళవారం వరకు కేరళ, మాహె, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. కర్ణాటక, కొంకణ్, గోవాలో ఈరోజు అక్కడక్కడ వేడిగా, ఉక్కపోతగా ఉంటుందని ఐఎండీ తెలిపింది.

**NSD**

**----------------------------**

**CRICKET - 3RD T20I - IND-WI**

భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరుగుతున్న 3వ టీ 20 మ్యాచ్ లో టాస్ గెలిచిన వెస్టిండీస్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. కాగా, రాంచీలో జరిగిన రెండో T20 మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆరు వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించడంతో, ఐదు మ్యాచ్‌ల సిరీస్లో ప్రస్తుతం ఇరు జట్లు 1-1 తో సమంగా ఉన్నాయి.

**NSD**

**----------------------------**

**SWATI EP-I 11.10.26**

## PM-CHENNAI SCHOOL ADDRESS

Prime Minister Narendra Modi has said, the world is looking for solutions to emerging challenges and expressed confidence that India's youth have the talent and potential to provide them. Mr Modi was speaking at Golden Jubilee celebrations of Jaigopal Garodia Hindu Vidyalaya in Chennai this evening. Mr Modi stressed that the youth will play a crucial role in realising the vision of a Viksit Bharat, or a developed India. He said, India offers immense opportunities for young people and urged them to realise their potential and contribute to the nation's development. He asserted that the innovative ideas and solutions developed by young people would shape not only India's future but also the future of the world. The Prime Minister expressed confidence that the country's aspirations could be achieved through collective efforts.

Highlighting India's manufacturing growth, Mr. Modi said, the expansion of the sector has generated direct and indirect employment opportunities for young people. He noted that India's defence exports had increased 50-fold, while engineering exports had also reached a new record. The Prime Minister said India has become the world's second-largest mobile phone manufacturer. He added that electronics exports have increased 11-fold since 2014.

Mr. Modi also highlighted the expansion of Metro rail services, saying the number of cities with Metro connectivity had increased from five in 2014 to 25 at present.

Referring to Tamil Nadu's development, the Prime Minister said, governments may change, his commitment to the state's progress and the welfare of its people remained steadfast. He said he will work with Chief Minister C. Joseph Vijay to take the state's development journey forward.

On the occasion, Mr. Modi also congratulated Vishwa Hindu Vidya Kendra on completing 50 years. Recalling its beginnings in 1975 as a small school in Chennai's West Mambalam area, he said, the institution had started with just seven students, limited facilities and no permanent building. He credited its growth to determination and a strong spirit of service. <><><>

**TV/1701**

**SWATI EP-I 11-10-2026**

**EVE PM-CHENNAI VISIT**

Prime Minister Narendra Modi inaugurated and laid the foundation stones for a series of development projects worth more than 13 thousand crore rupees across Tamil Nadu at an event held at IIT-Madras in Chennai today. The projects span road and rail transport, port infrastructure, petroleum and scientific research. Tamil Nadu Chief Minister C. Joseph Vijay was also present on the occasion. The projects include National Highway works worth around 3-thousand-700 crore rupees, initiatives at Chennai Port, Kamarajar Port and V. O. Chidambaranar Port, and the development of railway stations under the Amrit Bharat Station Scheme.

Addressing the gathering, Prime Minister Modi described the inauguration of projects worth 13-thousand crore rupees in Tamil Nadu as a historic occasion, saying the initiatives will improve connectivity, strengthen industry and trade, and create employment opportunities for the state's youth. Mr. Modi said the projects will make daily travel easier and support the state's economic growth.

Recalling his interactions with former Tamil Nadu Chief Ministers M. Karunanidhi and J. Jayalalithaa, Mr. Modi said he had also worked with former Chief Ministers O. Panneerselvam, Edappadi K. Palaniswami and M. K. Stalin during his tenure as Prime Minister. He said that despite changes in governments, his commitment to the development of Tamil Nadu and the welfare of its people had remained unchanged. He added that he would continue this journey in cooperation with Chief Minister C. Joseph Vijay. .

Recalling his journey in public service, Mr. Modi said he had completed 25 years as head of government, having taken the oath as Gujarat Chief Minister in October 2001 before becoming Prime Minister. Mr. Modi said India's progress draws strength from its rich cultural heritage, scientific achievements and modern infrastructure. He cited Tamil Nadu's temples, scientific institutions and Metro rail network as examples of how tradition and modern development can go hand in hand. The Prime Minister also extended Navaratri greetings to the people of the state

Mr. Modi also dedicated to the nation the Sudha Gopalakrishnan Brain Centre at IIT Madras. The centre is part of a pioneering scientific initiative to map more than 100 human brains and create three-

dimensional atlases at cellular resolution. The research will cover the entire human lifespan, from the foetal stage to old age.

The Prime Minister also released C-STROKE, a unique atlas of the human brain affected by ischaemic stroke. Featuring more than one thousand annotated microscopic sections, the atlas is expected to help researchers worldwide identify new targets for treatment.

Earlier in the day, Mr. Modi inaugurated the Poonamallee–Vadapalani stretch of Phase Two of the Chennai Metro Rail Project, built at a cost of around 4-thousand-900 crore rupees. The Prime Minister and Chief Minister C. Joseph Vijay jointly flagged off the new Metro services and travelled on the train.

The newly inaugurated stretch is part of Corridor Four of Phase Two. It includes 11 elevated Metro stations spread across approximately 15 kilometres. The projects are aimed at strengthening transport connectivity, improving infrastructure and advancing scientific research in Tamil Nadu.
<><><>

**PTI/ANI/DD NEWS/1530**

**SWATI EP-I 11-10-2026**

**DEFENCE-INS TRISHUL**

Indian Navy ship INS Trishul has arrived at Plymouth in United Kingdom, to participate in the India-UK bilateral maritime exercise KONKAN-26 with the Royal Navy.

The Ministry of Defence said, the exercise is being conducted off Plymouth in two phases till Thursday. Over the past two decades, KONKAN has evolved significantly in scale and complexity, enhancing interoperability and mutual understanding between the two Navies.

The Ministry said, the exercise reaffirms the shared commitment of India and the UK to ensuring secure, open and free seas. It also reflects the Comprehensive Strategic Partnership outlined in the India-UK Vision 2035. It added that through the exchange of best practices and enhanced operational cooperation, KONKAN-26 aims to strengthen the ability of both Navies to operate seamlessly in complex maritime scenarios, reinforcing their enduring partnership and shared commitment to maritime peace and security. <><><>

**NITIKA/AKSHIT/1534 HRS**

**SANJIO DP-I 11.10.2026**

**BJP CONGRESS PRESSER**

BJP today hit out at the Congress party for failing to act against its Member of Parliament, Bimol Akoijam, following his termination from Jawaharlal Nehru University over allegations of sexual misconduct. Addressing a press conference in New Delhi today, BJP MP Bansuri Swaraj raised questions over maintaining silence by the top leadership of congress on this issue. She demanded senior Congress leader Rahul Gandhi to take strict disciplinary action against the party MP and suspend him immediately.

**BYTE-BANSURI SWARAJ**

Ms SwaraJ noted that in May this year, eleven female students had filed complaints of sexual harassment against Bimol Akoijam. She stated that following an inquiry conducted under the Internal Committee constituted as per the POSH Act, JNU had immediately terminated Bimol Akoijam as Professor.

**SAKLEN/1152**

**SANJIO DP-I 11.10.2026**

**RAILWAY - RECRUITMENT**

The Railway Recruitment Boards (RRBs) have released the notification for the Non-Technical Popular Categories, Graduate recruitment 2026. The Ministry of Railways informed that the recruitment is being conducted for three thousand 548 graduate-level posts across Indian Railways. The Ministry of Railways informed that the recruitment covers four categories of posts, including Chief Commercial Cum Ticket Supervisor, Goods Train Manager, Junior Accounts Assistant Cum Typist and Senior Clerk Cum Typist. The online application process commenced on the 8th of October, and eligible candidates can submit their applications till the 6th of the next month. Candidates can access the detailed notification, vacancy distribution, eligibility criteria and recruitment updates through the official Railway Recruitment Board's website.

**<><>NITIKA/AKSHIT/1325**

**SANJIO:: KAMINI DP-II 11.10.2026**

**OIL TANKER RESCUE**

The Consulate General of India in Dubai has confirmed that all 22

Indian crew members aboard oil tanker MT GEM No. 2 have been rescued and are safe. This follows a fire incident on the vessel off the Ras Al Khaimah coast. In an update, the Consulate said it was in touch with UAE authorities and extending all possible assistance and support to the Indian seafarers. According to the Emirates News Agency (WAM), the Coast Guard Division of the UAE National Guard Command had rescued 22 Asian nationals after receiving a report of a fire aboard an oil tanker on October 10. The Coast Guard located the vessel and rescued all crew members, who received first aid before being handed over to the relevant authorities. All those rescued were reported to be in stable health.

**<><><> Manish Shiva/Dubai/mail/1352**

**SANJIO DP-I 11.10.2026**

**IMD - DAY WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal till Tuesday. Similar weather conditions are expected over Andhra Pradesh, Jharkhand, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha and West Rajasthan today. IMD also said that the hot and humid weather condition is likely at isolated places over Coastal Karnataka, Konkan and Goa for the day.

**<><>NITIKA/SAMARTH/1224**

**SWATI EPII 11.10.26**

**EAST AFRICA-BOAT CAPSIZE**

The International Organization for Migration (IOM) has reported that 109 migrants, including 15 children have lost their lives after a boat carrying 305 people capsized off the coast of Djibouti in East Africa. The boat was travelling from Djibouti to Yemen when the accident occurred on Thursday night. The deceased included 52 men, 42 women and 15 children. More than 80 people survived, while at least 116 others remain missing.

In a statement, the IOM said tens of thousands of migrants from the Horn of Africa travel through Djibouti and cross the Bab el-Mandeb Strait towards Gulf countries in search of safety and better economic opportunities.

**VIKAS/PTI/1711**

**MANDAVIYA - BRICS SPORTS**

Union Minister of Youth Affairs and Sports Dr Mansukh Mandaviya will inaugurate the BRICS Traditional and Indigenous Sports Demonstration Games 2026 in Ahmedabad, on Monday. The Games are being organised by the Ministry of Youth Affairs and Sports in collaboration with the Gujarat Government under India's BRICS Chairship. It will bring together delegations from BRICS Member and partner countries to showcase traditional and indigenous sporting practices. The Ministry said that the games will also promote cultural exchange, heritage preservation and people-to-people cooperation through sport. It added that designed as a non-competitive platform, the Games will focus on the demonstration, documentation, and exchange of traditional sporting practices.

The Ministry also informed that bilateral meetings with visiting delegations are planned on the sidelines of the event. These meetings are aimed at exploring opportunities to strengthen cooperation in sports and promote traditional and indigenous games within the BRICS framework.